# పరమాన్నం


డా॥ ఎన్.వి. రామరాజు

రెండు రోజుల్నుంచి జోరుగా వాన కురుస్తోంది. ఈ మధ్య కాలంలో ఆకాశంలో మబ్బులు ఊరిస్తున్నాయేకానీ, పట్టుమని పదినిమిషాలు కురిసింది లేదు! అప్పట్లో వానకాలమంటే అన్ని ఊళ్లలో కుండపోతవర్షాలే! ఇప్పుడలా కాదు వరుణుడిష్టం. మహాలక్ష్మి కాలనీలో పడితే రాజారాంనగర్ కాలనీలో ఉండదు! అక్కడి వాళ్లిక్కడికొచ్చి ''అరే! ఇక్కడ వాన పడిందే! అని ఆశ్చర్యపోవడం మామూలైపోయింది. వరుణుడికి పక్షపాత మెక్కువైంది. బాగా పిసినారి కూడా అయిపోయాడు. మనుష్యుల్ని చూసి నేర్చుకున్నాడేమో!

మా పిల్లలు బడి ఎగ్గొట్టి కాగితపు పడవల్తో వాననీటిలో ఆడుకొంటున్నారు. కన్సల్టేషన్ రూంలో కూర్చుని వానను చూడటం నాకు చాలా ఇష్టం. ఉదయం నుండి ఎడ తెరిపిలేకుండా కురుస్తూనేవుంది వాన. మా పిల్లల్లాగే నేను కూడా హాస్పిటల్‌కి డుమ్మా కొట్టి వర్షాన్ని ఎంజాయ్ చేస్తున్నాను. మధ్య మధ్యలో పిల్లలకు కత్తిపడవలు, గూటిపడవలు చేసిస్తూ వారి ఆటల్లో పాల్గొంటున్నాను.

ఇంట్లోంచి శ్రీమతి మూడో బెల్లు కొట్టింది. పిల్లలు వానలో తడుస్తూ ఆమెను పట్టించుకోవడమే లేదు. చివరకు ఫిర్యాదు చేస్తున్నట్టు నా దగ్గరకొచ్చింది. ''పొద్దుట్నుంచి టిఫిను కూడా తినకుండా పిల్లల్తో తడుస్తూ మీరు కూడా ఏమిటండీ ఆటలు!'' అంది. మా పిల్లలకు ఆకలంటే ఏమిటో తెలీదు. తిండి దగ్గర రోజూ గొడవలే. మా శ్రీమతి కదలకుండా ద్వారం దగ్గరే నిలబడింది. పిల్లలు ఆమెను చూసి అసహనంగానే ఆడుకుంటున్నారు.

''హైల్త్‌లైను డాబా నుంచి చికెన్-65 తెప్పించాను. ఆలస్యం చేస్తే చల్లారిపోతుంది! మీ యిష్టం'' అంటూ వార్నింగిచ్చి లోనికెళ్లిపోయింది. పిల్లలు ఆమెనే ఫాలో అయ్యారు. వారితో పాటూ నేనూ. చికెన్-65 సంగతిని



చెయ్యి కడుక్కుంటూ ''తందూరి చికెనైతే బాగుండేది మమ్మీ'' అన్నాడు పెద్దబ్బాయి.

''ఇంతకూ మీరు తిన్నారా'' అని అడిగాడు చిన్నాడు.

ఏది వండినా అయిష్టంగానే తింటారు. అన్నం రుచి వీరికి తెలిసినట్లు లేదు. మేము చిన్నప్పుడు ఈ అన్నం కోసం ఎంతగా ఎదురుచూసే వాళ్లమో వీరికెలా తెల్సు? అందుకే వర్షం కురిసినప్పుడల్లా ఆకలితో అల్లాడిన ఆ రోజు, అమృతం లాంటి గంజి అన్నం గుర్తొస్తాయి. ఇది నిన్నో మొన్నో జరిగినది కాదు. పాతిక సంవత్సరాల క్రితం జరిగిన సంఘటన. వర్షం కురిసినప్పుడల్లా నా స్మృతి పథంలో మెదులుతూనే వుంటుంది.

***

మా కాలేజీకి దసరా శెలవలిచ్చి రెండు రోజులైంది. దసరాశెలవలంటే దాదాపు అక్టోబరు నెలంతా శెలవలే! కాలేజీ మూసేస్తే హాస్టలు కూడా మూసేస్తారు కదా! మరింక ఇంటి కెళ్లాల్సిందే. హాస్టల్లోనైతే రోజూ ఉదయం టిఫినూ, మధ్యాహ్నం, రాత్రి కడుపు నిండా భోజనం పెడతారు. మంచి రూముల్లో వెచ్చగా పడుకోవచ్చు. ఇంటికెళ్తే ఏముంది. శెలవలన్నీ ఇంట్లో బయటా వానలో తడుస్తూ గడపాల్సిందే! ఆ రోజుల్లో వానలు నెలలు తరబడి కురిసేవి. పొడినేల చూద్దామన్నా కనబడేది కాదు. ఇప్పటిలా చుట్టపు చూపుగా వచ్చిపోయేవి కావు. అందుకే వర్షాకాలమంటే ఇష్టమున్నా దసరా శెలవలంటే మాత్రం ఇష్టముండేది కాదు. అయినా తప్పదుగా అందరూ ఇంటికెళ్లాలన్న తొందరలో పెట్టెలు సర్దుకుని ముందురోజే వెళ్లిపోయారు. నాకు చార్జీలు లేక ఆగిపోయాను. మాది భట్టిప్రోలు దగ్గరొక పల్లెటూరు. గుంటూరు నుంచి మా వూరి మీదుగా బస్సులుంటాయి కానీ చార్జీలెక్కువ. అదే రైలు బండైతే రెండు రూపాయలే! ఆ ముందు రోజే ధర్మారావుని అప్పడిగాను. ఒక్క రూపాయి కూడా లేదన్నాడు, అమ్మతోడు అని ఒట్టు కూడా వేసుకొన్నాడు. ఇంకా ఒకరిద్దర్ని అడిగితే వాళ్లు కూడా లేవన్నారు. నిజంగానే వాళ్ల దగ్గర డబ్బుల్లేవనుకున్నాను. కానీ ఆ మధ్యాహ్నం వాళ్లంతా టపాకాయలు తెచ్చుకుని కాల్చుకుంటుంటే నాకు బాధేసింది.

ఎలాగైనా ఇంటికెళ్లాలని నిర్ణయించుకున్నాను. చేతిలో పైసా లేదు. లగేజీతో ఎలా? వర్షం కురుస్తూనే వుంది. సాయంత్రం ఐదున్నర గంటల రైలుకెళ్దామనుకున్నాను. నా ట్రంకుపెట్టెతో స్టేషన్‌కు చేరాను. ప్రయాణీకులతో స్టేషన్ రద్దీగా వుంది. స్టూడెంట్స్, ఎంప్లాయ్స్ అందరూ ఆ ట్రైన్‌కే వెళ్తారు. టికెట్టు కౌంటరుపైన వున్న 'టిక్కెట్టు లేకుండా ప్రయాణం చేయడం నేరం, అందుకు జైలుశిక్ష- 250 రూపాయలు జరిమానా విధించబడును' - అనే నోటీసు బోర్డు నన్ను భయపెట్టింది. నేనెప్పుడూ టిక్కెట్టు లేకుండా ప్రయాణం చేయలేదు. టిక్కెట్టు లేకుండా రైలెక్కితే, టిక్కెట్టు కలెక్టరు పట్టుకుంటే ఫైను కట్టమంటాడు. నా దగ్గర డబ్బుల్లేవంటే జైలులో పెడతారు. తర్వాత మా నాన్నకి కబురెడతారు. అంజియ్య గారబ్బాయి టిక్కెట్టు కొనకుండా రైలెక్కి జైలుకెళ్లాడంటే మా వూర్లో ఎంత అప్రదిష్ట పరువునష్టం! 'రైలెక్కొద్దని'- అంతరాత్మ ఎదురుతిరిగింది. మరి ఎలా? ఈ ట్రంకుపెట్టెని నెత్తిన పెట్టుకొని కుండపోత వానలో డెబ్బై కిలోమీటర్లు నడిచి వెళ్లడం మాటలా?!

రెండ్రోజుల్నుంచి కడుపులో ద్రవపదార్థం తప్ప ఘనపదార్థమే పడలేదాయె! ఎట్లాగా?! ట్రంకుపెట్టె మీద కూర్చుని ఆలోచించసాగాను. రైల్వే కూలీనడిగితే పదిగంటలకు ఇంకో రైలుందని చెప్పాడు. అయితే అది తెనాలిలో గంటపైగా ఆగి మరలా బయలుదేరుతుందిట! అట్లాయితే భట్టిప్రోలు చేరడానికి అర్ధరాత్రి ఒంటిగంటపైనే పడుతుంది. 'దెయ్యాల బండంటే' ఇదే కాబోలు. మానాన్న ఎప్పుడైనా తెనాలి వెళ్లివచ్చినపుడు చెప్తూ వుండేవాడు. దెయ్యాలబండి కొచ్చానని. నాకూ కొంచెం భయమేసింది. తిరిగి హాస్టల్‌కెళ్లి ఇంకెవరి నన్నా అప్పడుగుదామనుకున్నా మనసొప్పలేదు. 'గుంటూరునుండి రేపల్లె వెళ్లే పాసింజర్ ఒకటవ



## స్ట్రిప్పర్‌గా దియా మీర్జా

అందాలరాణి దియామిర్జా రాబోయే సినిమా తుమ్‌సా నహీ దేఖాలో స్ట్రిప్పర్‌గా నటిస్తోంది. ఈ పిల్లకేమయింది అని అంతా గుసగుసలు పోతున్నారు. కానీ దియా మాత్రం అది చాలా ఉదాత్త పాత్ర అంటోంది. ఆ పిల్ల చెబుతున్నదాన్నిబట్టి తనది అందులో అంతులేనికథ సినిమాలో జయప్రద వేషం లాంటిది. మనసులో దావాలనం రగులుతున్నా పైకి చిరునవ్వు పులుముకుని తిరిగేసే పాత్ర అనీ, దాని గురించి ఎలాంటి సంశయాలు పెట్టుకున్నా కళ్లుపోతాయని అడిగినవారినల్లా కోప్పడుతోంది. ఇందులో తన డైలాగ్స్ తూటాల్లా పేలతాయని అంటోంది. అదేమో మనకు తెలీదుకానీ దియాచేసే బార్‌డాన్స్ మాత్రం హల్వాలా వుందని ట్రేడ్ పండిట్‌ల భోగట్టా.

నెంబరు ప్లాట్ ఫారం నుండి బయలుదేరడానికి సిద్ధంగా వుందనే' ఎనౌన్స్‌మెంటు రెండు మూడుసార్లు వినిపిస్తూనే వుంది. దాని మానాన దాన్ని పోనియ్యి- నేనైతే పదిగంటలకల్లో దెయ్యాల బండికే వెళ్లామని నిర్ణయించేసుకున్నా! దెయ్యాల బండికైతే పాసింజర్లు ఎక్కువగా వుండరు కాబట్టి టికెట్టు కలెక్టర్లు రారని, చెకింగు వుండదని ధర్మారావు చెప్పగా గుర్తొచ్చి, ఇంకేం దానికే పోదామనుకున్నాను.

పద గంటలవరకు కూర్చోవాలంటే ఇబ్బందిగానే వుంది. స్టేషన్‌లోకెళ్లడానికి లేదు. టిక్కెట్లిచ్చే దగ్గరున్న హాల్లోనే వుండాలి. బిచ్చగాళ్లతో, తినుబండారాలమ్మే వాళ్లతో వర్షానికి రాత్రికి తలదాచుకోవడానికొచ్చిన వాళ్లతో, కుండలు కంచాలు గోనెసంచుల్లో కట్టుకుని భార్యాబిడ్డలతో పల్నాడు ప్రాంతాలకెళ్లే కూలీజనంతో గోలగోలగా వుంది. అక్కడే అన్నాలుతినేవారు, చుట్టలు బీడీలు కాల్చేవారు, కబుర్లు చెప్పుకునేవాళ్లు పదిగంటలయ్యేసరికి పది యుగాలుగా గడిచినట్లయింది. ఈ లోపు రెండుసార్లు మంచినీటి కుళాయిదగ్గరకెళ్లి కడుపునింపుకొచ్చాను. జనం బిలబిలమంటూ బయటికొస్తున్నారు. రేపల్లె రైలొచ్చినట్టుంది. ట్రంకుపెట్టెను తీసుకుని రేపల్లె రైలు దగ్గరకెళ్లాను. జనం పల్చగా వున్నారు. బోగీకి ఐదారుగురు కూడా లేరు. ధైర్యం చేసి బోగిలోని కెక్కి ట్రంకుపెట్టె పెట్టి దిగొచ్చాను. రైలు బయలు దేరే వరకు ప్లాటుఫారం మీదే వుండటం ఎందుకన్నా మంచిదనుకున్నాను. ఈలోపు ప్లాట్‌ఫారంకీవైపు నుంచి ఆ చివరవరకు రెండు మూడు చెక్కర్లు కొట్టాను. నల్ల కోటులేసుకున్న టిక్కెట్టు కలెక్టరు లాంటి వ్యక్తి ఎవరైనా కనబడతాడేమోనని, అలాంటి వ్యక్తి ఎవరూ కన్పించలేదు. రైలు మెల్లిగా బయలుదేరింది. కొంచెం స్పీడందుకుంది. ధైర్యం చేసి రన్నింగ్ ట్రెన్ ఎక్కేశా! రైలు మూడు వంతెనలు, కుగ్లర్ హాస్పిటల్ దాటి విజయవాడ - మంగళగిరి రోడ్డు రైల్వేగేటు దగ్గర స్లో అయింది. ఎవరైనా చెకింగుకొస్తారేమోనని భయమేసింది. ఎవరో చైనులాగినట్టున్నారు. గార్డు వచ్చి చెక్‌చేసి పచ్చ దీపం ఊపగానే రైలు బయలుదేరింది. వేజండ్ల స్టేషన్లో కొంచెంసేపాగింది. ఒకరిద్దరు దిగినట్లున్నారు. ఒక్కరో ఇద్దరో ఎక్కారు. రైలు వానతో పోటీ పడుతూ పరిగెడుతోంది. సంగం జాగర్లమూడి స్టేషన్లో ఒక్కరు దిగారు. ఎవ్వరూ ఎక్కలేదు. బకింగ్ హామ్ కాలవ వంతెన దాటేటప్పుడు రైల్ చేసే శబ్దం వింతగా వుంది. కాలువ నిండుగా ప్రవహిస్తోంది. ఆ కాలువలోని నీరే మనం తాగేదని మా హాస్టల్ వార్డెన్ ఫ్రెడరిక్ గారు చెప్పిన గుర్తు. బ్రిటీషువాళ్లు పరిపాలించేటప్పుడు బెజవాడ నుండి మద్రాసు వరకు సరకుల రవాణా అంతా పడవలలోనే ఈ కాలువ మీద సాగేదని మా తాత చల్లాపల్లి రాజారత్నం చెబుతుండేవాడు. ఆయన ఆ కాలువమీద కళాసీగా పనిచేసేవాడు. ఆ ఆలోచనలో వుండగానే రైలు అంగలకుదురుదాటి తెనాలి చేరింది. నేనున్న బోగీ సరిగ్గా బండ్ల పుల్లయ్య ఫుట్‌పాత్ ముందాగింది. ఆ కొట్లో వున్న అమృతపాణి అరటిగెలలు, యాపిల్ పండ్లు చూసేసరికి... మగతగా వున్న ఆకలి నిద్రలేచింది. ఆ కొట్లో వున్న పండ్లన్నీ తినగల ఆకలది. దాని బాధకు కుళాయి దగ్గరకెళ్లాను. అర్ధరాత్రి ఆపైన జోరున వాన. స్టేషన్‌లో సందడేలేదు. ఇక్కడొక గంటన్నా గడపాలి! రేపల్లె నుండి రైలొస్తే గాని నేనెక్కిన బండి బయల్దేరదు. సింగిల్‌లైను. అక్కడున్న సిమెంటు బెంచీమీద కూర్చోబోయే లోపే ఎవరో బిచ్చగాడు బిస్తరు పరచాడు. నే కూర్చోడానికి ఖాళీలేదు. కాళ్లు పీకుతున్నాయి. ఒక్క బెంచీ ఖాళీ లేదు. వున్నవన్నీ ఇలాంటి వారితో నిండిపోయాయి. వీళ్లు ఎంత అదృష్టవంతులో అనుకున్నాను. టిక్కెట్టు కొనలేదన్న భయం లేదు. ఆకలి లేదు కదా వారికి!

స్టేషన్లో వున్న సినిమా పోస్టర్లు, ఎడ్వర్‌టైజ్‌మెంట్లు చూస్తూ దాదాపు గంటపైగా కాలక్షేపం చేశా! అప్పుడప్పుడు కొన్ని పాసింజర్ రైళ్లు, గూడ్సు రైళ్లు వచ్చిపోతూనే వున్నాయి. ఎందుకన్నా మంచిదని నల్లకోటు వేసుకున్న టికెట్టు కలెక్టరుకోసం స్టేషన్ మొత్తం తిరిగాను. ఎక్కడా జాడలేదు. ఈ వాన, చలిలో ఏ రైల్వే రెస్టు రూంలోనో రగ్గు కప్పుకుని వెచ్చగా పడుకుని వుంటాడు. నేను నా బోగీ దగ్గరకొచ్చేసరికి టీ స్టాలు ముందు కొందరు పొగలు కక్కుతున్న టీ సాసర్లో పోసుకొని తాగుతున్నారు. వర్షంలో వేడి వేడి టీ తాగటం ఎంత అదృష్టం! వెంటనే మా హాస్టల్ కుక్ బెంజిమెన్ ఇచ్చే టీ గుర్తొచ్చింది.

ఆశ చావక జేబులు తడుముకున్నాను, నిరాశే మిగిలింది!

మరికొంతసేపటికి రైలు బయలుదేరింది. రైలెక్కి యధాప్రకారం తలుపు దగ్గరే నిల్చున్నాను. వర్షపు జల్లు పడుతున్నా అక్కడే నుంచొని చీకట్లో వర్షాన్ని చూస్తున్నాను. కరెంటు పోయినట్టుంది వైకుంఠపురం గుడి మసగ్గా కన్పిస్తుంది. బోగీల్లో సీట్లు లేక కాదు నేను తలుపు దగ్గర నిల్చున్నది. బోగీ అంతా ఖాళీనే! నేను సీట్లో కూర్చుని వుండగా టికెట్టు కలెక్టరొచ్చి- టిక్కెట్టు లేదని తెలిసి- టిక్కెట్టు కొనకుండా దర్జాగా కూర్చున్నావేరా? అని బూతులు తిడతాడేమోనని భయమేసి ప్రయాణమంతా తలుపుదగ్గరే నిలబడాలని ముందే నిర్ణయించుకున్నాను. అందుకే కాళ్లు విపరీతంగా పీకుతున్నాయి.

రైలు జంపని, వేమూరు, పెనుమర్రు స్టేషన్ కూడా దాటేసింది. ఈ స్టేషన్లలో ఒక్కరూ ఎక్కిన దిగిన వారు లేరు. పెనుమర్రు దాటి పెద్ద కాలువ వంతెన మీదకు రైలువచ్చేసరికి... ఇక వచ్చేది భట్టిప్రోలని... సంతోషం కలిగింది. అంతలోనే భయం వేసింది. ఇక్కడెవరన్నా టి.సి. వుండడు కదా! పట్టుకుంటే ఇంకా ప్రమాదం. తెలిసిన వారు చాలా మంది వున్నారు భట్టిప్రోలులో.

స్టేషనొచ్చింది. పెట్టె పట్టుకొని భయం



## 'కిమ్' కర్తవ్యం

కిమ్ శర్మ గుర్తుందిగా. కృష్ణవంశీ ఖడ్గం సినిమాలో ముసుగు వేయొద్దు అంటూ యువతకు కర్తవ్యబోధ చేసే సుందరి. పిల్ల పొట్టిదైనా చాలా గట్టిది. తన దేశమైన ముంబైలో ఇంకా మంచి హిట్టు కొట్టలేదు. ఈ మధ్య ఫిదా సినిమాలో ప్రాధాన్యత వున్న వేషమైతే వేసిందికానీ ఆ సినిమా కాస్తా చీదేసింది. మరోవైపు తాజ్‌మహల్ సినిమా గురించి అక్బర్‌ఖాన్‌తో ప్రొడ్యూసర్స్ కౌన్సిల్‌లో తగదాలు. ఇప్పుడేదో పరిష్కారం అయిందంటున్నారు. ఫిదా సినిమాలో కిమ్‌ది చాలా చిత్రమైన వేషం. సినిమా బాగుంటే తప్పక చూడమని చెప్పేవాళ్లం. కానీ చాలా శిరోభారమాయె. ఇప్పుడు కిమ్ ఆశలన్నీ లల్లూప్రసాద్ యాదవ్‌మీదే. కంగారు పడకండి అది సినిమా పేరు. అందులో కూడా దంచేశానంటోంది. చూద్దాం...

భయంగా దిగాను. ఇద్దరు ముగ్గురు దిగేరు నాతోపాటు. స్టేషన్‌లో పురుగు లేదు. నా అదృష్టం కొద్దీ కరెంటు కూడా లేదు. భట్టిప్రోలు... భట్టిప్రోలు..... అంటూ రైల్వే కళాసీ అరుచుకుంటూ ఈ చివరినుంచి ఆ చివరి వరకు పోతున్నాడు.

స్టేషన్ బయటి కొచ్చేటపుడెవరికంటన్నా పడతానని భయపడ్డాను. అలాంటి ప్రమాదమేమీ జరగలేదు.

స్టేషను బయట మెట్లమీద నుంచున్నాను. ఇప్పుడు నేను స్వేచ్ఛాజీవిని. ఎవరికీ భయపడ నవసరం లేదు. అక్కడ్నుంచి మావూరెళ్లే రిక్షా లేమన్నా వున్నాయాని చూశాను. ఎవ్వరూ లేరు. వరదయ్య సైకిల్ స్టాండు దగ్గర కూడా ఒక్క పురుగు లేదు. దిగిన వారిలో మా వూరోల్లెవరైనా వున్నారారా అని చూశా! వాళ్లెప్పుడో వెళ్లిపోయారు. పెట్టె నెత్తిన పెట్టుకొని వర్షంలో తడుస్తూ బయలుదేరాను. ఇక్కణ్ణుంచి మా వూరు ఎంత లేదన్నా ఏడు కిలోమీటర్ల పైమాటే. వేగంగా నడిస్తే గంటన్నరలో చేరొచ్చు. ఇంటికెళ్లగానే ముందుగా కడుపునిండా అన్నం తినాలి. వెచ్చటి దుప్పటి కప్పుకొని హాయిగా నిద్రపోవాలి. ఆలోచన్లో వుండగానే భట్టిప్రోలు బస్టాండువచ్చింది. జానీ కొట్లో కూడా లైటు లేదు. ఈ టైంలో ఎవరుంటారు నా పిచ్చిగాని, కరించెట్టి వెంకటేశ్వర్లు గారిల్లు దాటగానే తమ్మన మల్లికార్జునరావు ఉన్నత పాఠశాల దగ్గరికొచ్చాను. వాచ్‌మెన్ పోతరాజు నాకు బాగా తెల్సు. నేను మా అన్నయ్యలందరం చదివిందా స్కూల్లోనే. ఏ క్లాసు రూంలోనైనా బెంచీమీద పడుకుని తెల్లారి లేచి వెళ్తే?! ఊహుఁ! ఆకలి నన్నాగనివ్వలేదు.... నిద్రాదేవి ఓడిపోయింది.

వర్షంతో పోటీపడుతూ వేగంగా నడవసాగాను. రోడ్డుకి రెండు పక్కలా వున్న చింతమామిడి చెట్లు గాలికి పిచ్చిగా తలలూపుతున్నాయి. అంతా చీకటయినా అలవాటు పడ్డ బాట కాబట్టి నాకే ఇబ్బంది లేదు. రోడ్డు మీద పురుగు మెదలడం లేదు. ఎప్పుడో ఒకసారొళ్లే లారీలు తప్ప. దూరంగా అద్దేపల్లె నుంచి గాబోలు కుక్కలు మొరుగుతున్నాయి. అద్దేపల్లి మసీదు సాలి చెరువు దాటి ముసలమ్మ సత్రం దగ్గరకు చేరేసరికి అక్కడున్న బావి గుర్తొచ్చింది. ఆ బావిలో నీళ్లు తాగి చాలా రోజులైంది. మా స్కూలు పిల్లలందరం తప్పకుండా ముసలమ్మ బావిలో నీళ్లు తాగేవాళ్లం. మా టిఫిన్‌బాక్సుల్లో ఇంట్లో వాళ్ల కోసం తీసుకెళ్లేవారం. కొబ్బరి నీళ్లకంటే తియ్యగా వుండేవి. బొక్కెన కోసం వెతికాను. చీకటిలో కనబడలేదు. సత్రంలో ఎవరో కాశీమజిలీ కథలు చెబుతున్నారు. లోనికెళ్లి అడుగుదామనుకున్నా. కానీ బావిలో నీళ్లు వంగితే చేతికందేలావున్నాయి. వంగి దోసిళ్లతో కడుపు నిండా తాగి బయలుదేరాను.


మా వూరు బస్టాండు దగ్గరున్న గౌడ అర్జున్ ఇల్లు చేరేసరికి అంతా బురదగా వుంది. ఇప్పటి వరకు తారు రోడ్డు మీద ఇబ్బంది లేకుండా నడిచాను. ఇక్కణ్ణుంచి బురద. మోకాళ్ల లోతు బురద. ఈ బురదలో నడవడం నాకు కొత్తేమీకాదు ఇబ్బంది కూడా కాదు. కొంచెం లేటవుద్ది అంతే! ఇంకెంత పదినిమిషాలు నడిస్తే మా ఇంటికి చేరతా.

మా వూరు మలుపు నీళ్ల తొట్టి దగ్గరున్న మద్దాల బసవయ్య గుడిసెల్లోంచి గుడ్డిదీపం వెలుగు కన్పిస్తోంది. ఊళ్లోకొచ్చిన తర్వాత కరణం గారింటి ముందున్న కాలువలో కాళ్లు చేతులు శుభ్రంగా కడుక్కున్నా. గౌండ్ల ఇళ్లన్నీ నిశ్శబ్దంగా వున్నాయి. ఈడే వెంకటేశ్వర్లు మాస్టారింటి ముందు మాత్రం వాన నీటితో చెరువులా తయారైంది. అందులో వందల సంఖ్యలో కప్పలు చేరి విపరీతంగా శబ్దం చేస్తున్నాయి. ఇంటిదగ్గరకు రాగానే నా రాక ఎలా పసిగట్టిందో రయ్ మంటూ మా టైగరొచ్చి నా కాళ్లు చుట్టేసింది. తిరిగి ఇంటికి పరిగెత్తింది. నా రాక ఇంట్లో వారికి చెప్పడానికి. డోకుపర్తి దీనమ్మ గొడ్లకు గడ్డేస్తూ నన్ను పలకరించింది. అవైపు రోడ్డులో నుంచి దుర్గయ్య పాడుతున్న రాయబారం పద్యాలు రాగయుక్తంగా విన్పిస్తున్నాయి ఇంటికి చేరేసరికి.

మా నాయనమ్మ, అమ్మ, జయ, గుడ్డి అందరూ మెలకువగానే వున్నారు. వారిని చూడగానే నా అలసట అంతా మాయమయ్యింది. ఆకలిమాత్రం అట్టాగేవుంది. ముందుగా "అన్నంపెట్టమ్మా! చాలా ఆకలిగా వుందన్నాను", ఒకరి మొహాలొకరు చూసుకున్నారు. నాకర్థం కాలేదు. మీరు మాట్లాడుకుంటూ వుండండని – మా నాయనమ్మ ఇంట్లో కెళ్లింది. కుండలో అడుగున మిగిలిపోయిన మెరికలు అప్పటికప్పుడు దంచి, చెరిగి నూకలతో అన్నం వండింది. అన్నం ఉడుకుతుంటే ఎక్కడలేని ఆకలేసింది. పదినిమిషాల్లో గుంట గిన్నెలో వేడి వేడి గంజి అన్నం పోసుకొచ్చింది మా నాయనమ్మ. ఆబగా లాక్కుని అన్నం మొత్తం గబగబా తినేసి, మిగిలిన గంజి గటగటా తాగేశాను. అంత రుచిగల అన్నం ఇంతవరకు తినలేదు. అందరూ నావంకే కన్నార్పకుండా చూస్తున్నారు. "మీరు తిన్నారా?" అని అప్పుడడిగాను.

గుడ్డి చెప్పింది. "ఇంట్లో బియ్యం లేక ఈ రోజు అన్నం వండుకోలేదన్నయ్యా" అని.

★




## ఇకపై బ్యాటరీలకూ రీసైక్లింగ్

పనికిరాని చెత్తాచెదారం, ప్లాస్టిక్‌గ్లాసులు, పేపర్లు తదితర వ్యర్థపదార్థాలను రీసైక్లింగ్ చేసి వాటికి కొత్తరూపం ఇవ్వడం మనకు తెలిసిందే. అయితే, వాడిపారేసిన బ్యాటరీలను కూడా రీసైక్లింగ్ చేసే ప్రక్రియకు మొట్టమొదటిసారిగా శ్రీకారం చుట్టింది యునైటెడ్ కింగ్‌డంలోని స్కాటిష్ హైలాండ్స్ సంస్థ. రీసైకిల్ చేసిన బ్యాటరీలను మొబైల్ ఫోన్లలోనూ, లాప్‌టాప్ కంప్యూటర్ల లోనూ, కంప్రెసర్లలోనూ వాడుకోవచ్చు.

పారేసిన బ్యాటరీలు ఏడాదికి సుమారు 680 మిలియన్లకు పైగా పేరుకుపోతున్నాయని ఒక అంచనా. దీనివల్ల పర్యావరణా నికి తీవ్రమైన హాని కలుగుతోంది. ఈ విషయాన్ని తొలుతగా గుర్తించింది స్కాట్లాండ్‌లోని భూప్రేమికుల బృందం. దాంతో ఈ బృంద సభ్యులందరూ కలిసి దీనికి తగిన పరిష్కారం కోసం ఒకప్రముఖ పర్యావరణ పరిశోధన, పరిరక్షణా సంస్థను సంప్రదించారు. దాని ఫలితమే ఈ బ్యాటరీల రీసైక్లింగ్‌కు నాంది. దానికితోడు అంత త్వరగా నాశనం కాని వ్యర్థపదార్థాలను వదిలించుకోవడం ఒక పెద్దతలనొప్పిగా మారడం, ఈ రీసైక్లింగ్‌వల్ల పర్యావరణానికి కూడా మేలు జరుగుతుందని భావించిన స్కాట్లాండ్ ప్రభుత్వం వీరి పరిశోధనకు కావలసిన ఆర్థిక సాయాన్ని, సామగ్రిని అందించి ప్రోత్సహించింది.

అయితే, దీనికి కొన్ని పరిమితులున్నాయి. రీసైక్లింగ్‌కు పూర్తిగా వాడేసినబ్యాటరీలు పనికిరావు. కనీసం రెండుశాతమైనా అందులో ఛార్జింగ్ వుండాలి. లిథియం – అయాన్ బ్యాటరీలనే రీసైక్లింగ్‌కు వుపయోగిస్తారు. తమ ప్రయత్నం సఫలమైతే ఈ లోపాలను కూడా అధిగమిస్తామన్న దృఢమైన ఆత్మవిశ్వాసం, ఆశాభావం వ్యక్తం చేశారు పరిశోధన సంస్థ డైరెక్టర్ డాన్‌బార్లో.

– డి.వి.ఆర్.